కాంగ్రెస్ మోసాలపై తహసీల్దార్‌కు వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్యకర్తలు

రాయపర్తి, జూలై 2: అసత్య ప్రచారాలు, అబద్ధాలతో రాష్ట్రంలో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కారు ఆరు నెలలుగా రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేస్తున్నదని బీజేవైఎం నాయకులు ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం వారు తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేవైఎం పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగులు, విద్యార్థుల కోసం తాము అలుపెరుగని పోరాటాలు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో నీళ్లు, నిధులు, నియామకాలే తమ ఎజెండాగా చెప్పుకున్న కాంగ్రెస్.. పాలన చేపట్టగానే రాష్ట్రంలోని నిరుద్యోగులను లెక్క చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నూనె అనిల్‌కుమార్, రాపాక ప్రశాంత్‌కుమార్, మంచాల సుమన్, జక్కుల సందీప్, రాసాల రాకేశ్ పాల్గొన్నారు.

స్టేషన్‌ను సందర్శించిన ఈస్ట్‌జోన్ డీసీపీ

సిబ్బందితో మాట్లాడుతున్న డీసీపీ రవీందర్

పర్వతగిరి, జూలై 2: పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఈస్ట్ జోన్ డీసీపీ పీ రవీందర్ సందర్శించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ ఈ శ్రీనివాస్, ఎస్సై జీ వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీమతి ఇశ్రత్ సుల్తాన, భర్త: మహమ్మద్ అబ్దుల్ అజీమ్, నివాసం: ఇ.నె. 3-1-252, కాకతీయ కాలనీ, హన్మకొండ గారు కోయల్‌కార్ లలితబాయి, భర్త: నరసింగ్‌లాల్, సా॥ ఇ.నెం. 6-7-138, రాయపుర, హన్మకొండ గారి వద్ద వారి యాజమాన్య హక్కుభుక్తములలో, స్వార్జితం దస్తావేజు నెం. 2419/1990, వరంగల్లు ఆర్.ఒ., సర్వే నెం. 578, ప్లాటు నెం. 17, విస్తీర్ణం: 300.00 చ.గ.లు, హన్మకొండ గ్రామము అందులో నిర్మించినటువంటి గృహము ఇ.నెం. 3-16-189/6/ఎ/1, పెద్దమ్మగడ్డ ఏరియా దిగువ హద్దులు కలిగినటువంటి ఆస్తి: తూర్పు: 30 ఫీట్ల రోడ్డు, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: ప్లాటు నెం. 18, మహమ్మద్ లియాఖత్ అలీ, దక్షిణం: ప్లాటు నెం. 16, రాజ్ మహమ్మద్ గారి ఇల్లు, కొని విక్రయ అగ్రిమెంటు చేసుకొనియున్నారు. అట్టిది వారు ఫైనల్ దస్తావేజు చేసుకొనుటకు సంసిద్ధంగా వున్నారు. కావున పై ఆస్తిపై ఎలాంటి లావాదేవీలు, తాకట్టులు, కోర్టు వ్యాజ్యములు, నిషేధ ఆజ్ఞలు, ఇతర హక్కులు ఉన్న ఈ క్రింది చిరునామాకు (7) రోజులలో తెలుపగలరు. ఆ పై ఎలాంటి ఆక్షేపణలు లేవని నిర్ధారించుకొని ఫైనల్ దస్తావేజు చేసుకొనగలరు. కావున తెలియజేయడమైనది.

ఇట్లు: **నమిలికొండ హరిత** M.B.A., LL.B
ఛాంబర్ ప్రాక్టిషనర్,
ఇ.నెం. 6-7-61, రాగన్నదర్వాజ,
హన్మకొండ. వరంగల్. సెల్: 9063065013

అంత్యక్రియలకు వెళ్లి వస్తూ..

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రాయపర్తి, జూలై 2: బంధువు అంతిమ సంస్కారాలకు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన తిర్మలాయపల్లిలో జరిగింది. ఎస్సై వడ్డే సందీప్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బండి సాయిలు(46) మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో తమ బంధువు మృతి చెందగా, అంత్యక్రియల కోసం సాయిలు బైక్‌పై వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో పోతిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలోని మలుపు వద్ద సాయిలు అదుపు తప్పి పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన సాయిలు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు హరీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

'రైతు భరోసా' సాయాన్ని త్వరగా ఇవ్వాలి

- అభిప్రాయ సేకరణలో అన్నదాతల వెల్లడి
- రైతులతో మాట్లాడిన డీసీవో సంజీవరెడ్డి

ఖానాపురం: అభిప్రాయాలు వెల్లడిస్తున్న రైతులు

చెన్నారావుపేట/నెక్కొండ, జూలై 2: వానకాలం పంటల సాగుకు రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని వెంటనే అందజేయాలని రైతులు కోరారు. చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ పీఏసీఎస్, నెక్కొండ సొసైటీలో రైతు భరోసాపై మంగళవారం అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీవో సంజీవరెడ్డి హాజరై రైతుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. నెక్కొండలో సొసైటీ చైర్మన్ మారం రాము మాట్లాడుతూ నెక్కొండ సొసైటీలో 1499 మంది రైతులకు సంబంధించి రూ. 9.25 కోట్ల రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. అత్యవసర సమావేశానికి 118 మంది రైతులు హాజరయ్యారు. వారిలో ఐదెకరాలలోపు రైతు భరోసా అందించాలని 80 మంది, పదెకరాలలోపు అందించాలని 14 మంది, సాగు చేసిన విస్తీర్ణానికి అందించాలని 15 మంది, మూడెకరాలలోపు అందించాలని ఏడుగురు, రెండెకరాలలోపు అందించాలని ఇద్దరు రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించినట్లు సీఈవో మోడెం సురేశ్ తెలిపారు. చెన్నారావుపేటలో జరిగిన సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, మాజీ సర్పంచ్ సిద్దన రమేశ్, ఎంపీటీసీ కడారి సునీతా సాయిలు, వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, డైరెక్టర్ మొగిలి వెంకట్‌రెడ్డి, నోడల్ ఆధికారి కిరూనాయక్, ఏవో శశికాంత్, ఏఈవో సంపత్, వీరారెడ్డి, అనుముల రవి, సొసైటీ సీఈవో పులి రమేశ్ పాల్గొన్నారు. అలాగే, నెక్కొండలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మా రెడ్డి రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మెండె వెంకన్న, ఏవో నాగరాజు, సొసైటీ డైరెక్టర్లు తాటిపర్తి నాగేంద్రమ్మ, పొరండ్ల రాంచందర్, జంగిలి లక్ష్మి, సింగారపు కమలమ్మ,కొయ్యడ వెంకన్న, తేజావత్ గోపి, రెడ్డబోయిన కుమారస్వామి, సొరపు శ్రీను, లావుడ్యా యాకూబ్, రైతు ప్రతినిధులు చల్లా చెన్నకేశవరెడ్డి, తాటిపెల్లి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాలు ఇలా..

ఖానాపురం/నర్సంపేట రూరల్: మండలకేంద్రంలోని రైతు వేదికలో రైతుభరోసా పథకంపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ కోసం ఖానాపురం సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఇన్‌చార్జి ఏడీఏ నగేశ్ ఆధ్వర్యంలో రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. రైతులు ఉపేందర్‌రెడ్డి, అశోక్ మాట్లాడుతూ పంటలు సాగు చేసే ప్రతి రైతుకూ పెట్టుబడి సాయం అందించాలని కోరారు. రైతులు మురళి, ప్రసాదరావు మాట్లాడుతూ ఐదు నుంచి పదెకరాలలోపు పంట భూములకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. రైతు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసాను తొలగించి పంటలకు మద్దతు ధర ఇస్తే బాగుంటుందన్నారు. 18 మంది ఐదెకరాలలోపు, 13 మంది పదెకరాలు, నలుగురు పంట సాగు చేసిన వారికే ఇవ్వాలని అభిప్రాయం తెలిపారు. నర్సంపేట పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ఏడీఏ కీసరి నగేశ్ రైతు భరోసాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు పదెకరాల వరకు, మరికొందరు కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖానాపురం సమావేశంలో కో ఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ విమల, ఏవో శ్రీనివాస్, ఏఈఓలు సంతోష్, నాగరాణి, సంధ్యతో పాటు సొసైటీ డైరెక్టర్‌లు, రైతులు, నర్సంపేటలో పీఏసీఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్, ఏవో కృష్ణకుమార్, విమల, ఏఈవో మెండు అశోక్, సొసైటీ పాలకవర్గ సభ్యులు దామెర రవిందర్, మొరాల మోహన్‌రెడ్డి, కోమాండ్ల రాజిరెడ్డి, బానోతు లక్ష్మణ్, పెసరు సాంబరాజ్యం, దరుగురి తిరుపతి, మిట్టగడపల సుప్రజ, బైరి జనార్దన్‌రెడ్డి, గుజ్జుల మాధవరెడ్డి, పాలాయి రాము, దొంగల వెంకటమ్మ, సీఈవో తడక రాజు, సిబ్బంది మధు, కిరణ్, బొంద్యాలు, సతీశ్, యామిని పాల్గొన్నారు.

రేపు జడ్పీ సర్వసభ్య సమావేశం

గిర్మాజీపేట, జూలై 2: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేవాన్ని గురువారం నిర్వహించేందుకు నిర్ణయించామని జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 11 గంటలకు జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ప్రారంభం కానుందని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

'ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి'

నర్సంపేట, జూలై 2: ప్రైవేట్ కళాశాలలకు మూడేళ్ల నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాల ప్రతినిధి జీజుల సాగర్ కోరారు. ఈ మేరకు నర్సంపేటలో మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2021-22, 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రైవేట్ కళాశాలలకు రావాల్సి ఉందన్నారు. తక్షణమే పెండింగ్ ఫీజులను ప్రభుత్వం చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు రవీందర్‌రావు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

నల్లబెల్లి, జూలై 2: మూడేళ్లలోపు పిల్లలను తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని టీచర్ ఆకుల సునీత అన్నారు. లెంకాలపల్లిలో మంగళవారం ఆమె మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలను స్కూళ్లలో చేర్పించుకోవడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎన్నో వసతులు కల్పిస్తున్నాయని, తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్ల మోజులో పడి చిన్నారుల భవిష్యత్‌ను నాశనం చేయొద్దని కోరారు.

పని ప్రదేశాల్లో నేమ్ బోర్డుల ఏర్పాటు

నర్సంపేటరూరల్, జూలై 2: గురిజాలలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని ప్రదేశాల్లో నేమ్ బోర్డులను జీపీ సిబ్బంది ఏర్పాటు చేశారు. కార్యదర్శి రాజమౌళి ఆధ్వర్యంలో పని ప్రదేశాల్లో ఈజీఎస్ నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేశారు. పనులకు సంబంధించిన పూర్తి వివరాలను నేమ్ బోర్డుపై రాయనున్నారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్, జూలై 2: రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని సిగ్నల్ పాయింట్ వద్ద 25 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు బ్రౌన్ కలర్ పాయింట్, బ్లాక్ అండ్ యాష్ కలర్ షర్ట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. వివరాలకు జీఆర్పీ పోలీస్‌స్టేషన్ లేదా ఎంజీఎం మార్చురీలో సంప్రదించాలని సూచించారు.

కూరగాయల వ్యాపారి మృతి

చెన్నారావుపేట, జూలై 2: ప్రమాదవశాత్తు కూరగాయల వ్యాపారి మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో జరిగింది. గ్రామానికి చెందిన వైనాల శివకుమార్(30) తల్లితో కలిసి కూరగాయల వ్యాపారం చేస్తున్నాడు. ఇతడికి మూర్ఛ వ్యాధి ఉంది. మంగళవారం ఉదయం బయటకు వెళ్లిన శివకుమార్ గ్రామంలో రహదారిపై నిర్మించిన డివైడర్‌లో నిలిచిన వర్షపునీటిలో పడి మృతి చెందాడు.

వనమహోత్సవాన్ని జయప్రదం చేయాలి

చెన్నారావుపేట, జూలై 2: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో దయాకర్ కోరారు. ఎఫ్ఏసీ ఎంపీడీవోగా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన దయాకర్ మండల పరిషత్ అధికారులతో సమీక్షించారు. ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలన్నారు. సమావేశంలో ఎంపీవో శ్రీధర్‌రాజు, ఏపీవో అరుణ, ఏపీఎం, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండలంలో వన మహోత్సవ్ కార్యక్రమాన్ని విజవయంతం చేయాలని ఎంపీడీవో శంకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ సీసీలు, వీవోఏలతో సమీక్షించారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో కనీసం వెయ్యి సీడ్‌బాల్స్ తయారు చేసి 5న ఖాళీ ప్రదేశాలు, గుట్టల వెంట సీడ్‌బాల్స్ వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్, ఏపీఎం కృష్ణమూర్తి, సీసీలు సుధాకర్, రవీందర్‌రాజు, రమాదేవి పాల్గొన్నారు.

నేడు వన మహోత్సవానికి శ్రీకారం

రాయపర్తి: వన మహోత్సవ కార్యక్రమానికి బుధవారం రాగన్నగూడెంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి శ్రీకారం చుట్టనున్నట్లు ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్ తెలిపారు. ఉదయం 8 గంటలకు గ్రామంలో ఆమె కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

మాట్లాడుతున్న డీఈవో వాసంతి

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కరీమాబాద్, జూలై 2 : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని డీఈవో వాసంతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ నేషనల్ గ్రీన్‌కాప్స్ వారు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు 'భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకోగలడం' అంశంపై మంగళవారం జిల్లాస్థాయి కవిత, పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్జీసీ కో ఆర్డినేటర్, సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆర్థిక సాయం

కాశీబుగ్గ, జూలై 2: కాశీబుగ్గలోని ప్రభుత్వ నరేంద్రనగర్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు మంగళవారం సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆర్థిక సాయం అందించారు. ఇప్పటి వరకు తాము 700 పైగా విద్యార్థులకు ఆర్థిక సాయం అందించామని చెప్పారు. హెచ్ఎం వెంకటేశ్వరరావు, పరమేశ్వర్, హరిశంకర్, ప్రకాశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రాయపర్తి: కొత్త రాయపర్తికి చెందిన గారె రామ్‌చందర్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి యువశక్తి యువజన సంఘం ప్రతినిధులు రూ. 7800 ఆర్థిక సాయం అందించారు. సంఘం అధ్యక్షుడు గారె బాబు, సభ్యులు మాచర్ల పరమేశ్వర్, గారె సందీప్‌కుమార్, మధు, నరేశ్, వెంకన్న, రామకృష్ణ, అనిల్‌కుమార్, విష్ణు, సుధాకర్, సాయిలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు రాజధాని సర్వీసులు

హనుమకొండ చౌరస్తా, జూలై 2 : వరంగల్ బస్‌స్టేషన్ నుంచి హైదరాబాద్ వరకు రాజధాని ఏసీ సర్వీసులను నడుపుతున్నట్లు వరంగల్-1 డీఎం మోహన్‌రావు తెలిపారు. రోజు ఉదయం 6, 7, 8 గంటలకు సాయంత్రం 5 గంటలకు వరంగల్‌లో రాజధాని ఏసీ సర్వీసులు అందుబాటులో ఉంటాయని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'సమావేశాన్ని విజయవంతం చేయాలి'

రాయపర్తి, జూలై 2: మండలకేంద్రంలోని రైతువేదికలో బుధవారం నిర్వహించనున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం-రాయపర్తి అత్యవసర సర్వసభ్య సమావేశానికి మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని చైర్మన్ కుందూరు రాంచంద్రారెడ్డి కోరారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని తెలిపారు.

'అభివృద్ధి పనులు పూర్తి చేయాలి'

గీసుగొండ, జూలై 2: వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాకలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ సూచించారు. మున్సిపల్ అధికారులతో కలిసి మంగళవారం పనులను పరిశీలించారు. రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆరీఫ్, రాజు, రమేశ్, జమీల్ పాల్గొన్నారు.

ఇద్దరు అదృశ్యం

కాశీబుగ్గ, జూలై 2: వరంగల్‌లోని మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఎనుమాములలోని సుందరయ్యనగర్‌కు చెందిన ఎండీ ఆయూబ్(28) సోమవారం రాత్రి రంగసాయిపేటలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి రాలేదు. అతడి తండ్రి బాషీద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే, శంబునిపేటకు చెందిన అసిన్(30) జూన్ 30న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భర్త యాకూబ్‌పాషా ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

'నిలిచిపోయిన పనులను వెంటనే చేపట్టాలి'

సారంగపాణి

నల్లబెల్లి, జూలై 2: కేసీఆర్ ప్రభుత్వం మండలాభివృద్ధికి రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేసిందని, నిలిచిపోయిన పనులను తక్షణమే చేపట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి డి మాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలన లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండలంలోని అన్ని గ్రామాల్లో తారు రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించారని గుర్తుచేశారు. టెండర్ల ద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు మట్టి, మెటల్ పనులు పూర్తి చేశారన్నారు. మిగిలిన పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించలేదని విమర్శించారు. రోడ్లపై పోసిన కంకరను పాలకుల వైఫల్యంతో కొందరు ఎత్తుకుపోతున్నారని, వెంటనే ప్రజాప్రతినిధులు, కలెక్టర్ స్పందించి సీసీరోడ్లతో పాటు తారురోడ్ల పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి ఆహ్వానం


ఎమ్మెల్యేకు శాలువా కప్పుతున్న ఎంపీటీసీలు

రాయపర్తి, జూలై 2: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిని మండలంలోని ఎంపీటీసీలు మంగళవారం తొర్రూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న సర్వసభ్య సమావేశం-మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సభకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపీటీసీలు భూక్యా గోవింద్‌నాయక్, కందికట్ల రాజమ్మ-రాజయ్య, చిక్కొండ రజితా వీరస్వామి ఉన్నారు.

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

నల్లబెల్లి, జూలై 2: పోగొట్టుకున్న బ్యాగును బాధితులకు అప్పగించి జీపు డ్రైవర్ మానవత్వాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. గవిచర్ల గ్రామానికి చెందిన సుంకరి అనూష మంగళవారం తన తల్లి పోగుల అరుణతో కలిసి పుట్టినిల్లు అయిన దుగ్గొండి మండలం గుడ్డేలుగులపల్లికి వెళ్లేందుకు బయల్దేరింది. ఈ క్రమంలో వారు వరంగల్ బస్టాండ్‌లో బస్సు ఎక్కి మల్లంపల్లిలో దిగారు. అయితే, బస్టాండ్‌లో కూర్చున్న చోటే బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ బ్యాగును మర్చిపోయినట్లు లబోదిబోమన్నారు. ఇదిలా ఉంటే.. రుద్రగూడెం గ్రామానికి చెందిన చందర్ నల్లబెల్లి నుంచి వరంగల్‌కు ప్యాసింజర్ జీపు నడుపుతున్నాడు. అనూష రోదనను గమనించిన ఓ వ్యక్తి వెంటనే వరంగల్‌లో ఉన్న జీపు డ్రైవర్ చందర్‌కు సమాచారం ఇచ్చాడు. అతడు వెంటనే బస్టాండ్‌కు వెళ్లి చూడగా గద్దెపై బ్యాగును గమనించి బాధితులకు ఫోన్‌లో తెలిపాడు. వారు వెంటనే మల్లంపల్లి నుంచి వరంగల్‌కు వెళ్లారు. అనంతరం అనూషకు బ్యాగును అప్పగించాడు. బ్యాగులో నెక్లెస్, పెద్ద సైజు రెండు బంగారు ఉంగరాలు, జత కమ్మలు, మాటీలు, వెండి మొలతాడు ఉన్నాయి. దీంతో డ్రైవర్ చందర్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

బల్దియా అదనపు కమిషనర్‌గా కృష్ణారెడ్డికి బాధ్యతలు

వరంగల్, జూలై 2 : బల్దియా అదనపు కమిషనర్‌గా కాశీబుగ్గ సర్కిల్-1 డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కమిషనర్‌గా పనిచేసిన అనీసుర్ రషీద్ ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అలాగే, బల్దియా కార్యదర్శి విజయలక్ష్మి 20 రోజుల పాటు సెలవుల్లో వెళ్లడంతో ఆ బాధ్యతలను సైతం కృష్ణారెడ్డికి అప్పగించారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

గిర్మాజీపేట/కాశీబుగ్గ, జూలై 2: నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏ సీపీ మధుసూదన్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం పాతబీట్‌బజార్ మహాలక్ష్మి కిరాణా షాపు నిర్వాహకుడు గుండేటి రాము వద్ద రూ.45,850 విలువైన పొగాకు ఉత్పత్తులను పట్టుకొని సీజ్ చేసి ఇంతెజార్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, రాజు, పీ దయాకర్, ఎస్సైలు శరత్‌కుమార్, నిస్సార్ పాషా, వెంకన్న పాల్గొన్నారు. అలాగే, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో పిన్నవారివీధిలోని అంబికా ఎం టర్ప్రైజెస్‌లోని రాజ్‌పురోహిత్ హనుమాన్ అనే గుమస్తాను అదుపులోకి తీసుకొని రూ.18,320 పొగాకు ఉత్పత్తులను పట్టుకున్నారు. యజమాని రాజ్‌పురోహిత్ గబ్బర్‌సింగ్ పారిపోయినట్లు ఏసీపీ తెలిపారు.

చినుకు పడితే చిత్తడే..

బురదలోనే పొలానికి వెళ్తున్న రైతు

చెన్నారావుపేట, జూలై 2: మండలకేంద్రం నుంచి పాకాల వాగు మీదుగా రంగాపురం వెళ్లే రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారుతున్నదని పాకాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోనాపురం, ఖాదర్‌పేట, గొల్లపల్లె, ముగ్దంపురంతోపాటు పలు గ్రామాలకు చెందిన రైతులు పాకాల ఆయకట్టు కింద వందలాది ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. వారంతా పంటల సాగు కోసం ఈ రహదారి ద్వారానే వెళ్లాల్సి ఉంటుంది. ఇటీవల కురిసిన చిరుజల్లులతో రోడ్డంతా బురదమయంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఈ దారిలో పాకాల వాగుపై చెక్‌డ్యాం, బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించి బ్రిడ్జి నిర్మాణంతో పాటు రోడ్డు వేసి తమ కష్టాలు తీర్చాలని రైతులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, the undersigned **ARABUNNISA HUSAIN, W/o. MOHAMMED KHAJA PASHA,** of my name as **ARAB UNNISA** have Changed my name to **ARABUNNISA HUSAIN,** R/o. H.No. 14-7-124, Opp: Zam Zam Masjid, Nizampura, Warangal, T.S.-506002, India.
NTW-00

CHANGE OF NAME
I, **AMEENA BEGUM, D/o. MD. THAJUDDIN,** R/o. H.No. 3-9-163, Reddy Colony, Hanamkonda. From know on wards, I will be called as **AMINA FIRDOUS, D/o. MD. THAJUDDIN,** Hanamkonda.

CHANGE OF NAME
I, **REENA BEGUM, D/o. MD. THAJUDDIN,** R/o. H.No. 3-9-163, Reddy Colony, Hanamkonda. From know on wards, I will be called as **